క్లుప్తంగా

నీటి గుంతల పనులు ప్రారంభం



మరికల్: మండలంలోని పూసల్‌పహాడ్ శివారులో గ్రామీణ ఉపాధి పథకం కింద నీటి గుంతల పనులను మంగళవారం ఎంపీడీఓ కొండన్న, ఏపీఓ ఊశన్నలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల షెడ్స్, నీటి గుంతలు, ఇంకుడు గుంతలు ఇతర పనులకు సంబంధించిన ఉపాధి పథకం కింద చేసుకోవచ్చని వారు రైతులకు వివరించారు. ఈ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హర్షవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిబిరంలో కంటి ఆపరేషన్లు



దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తిలో గత ఆదివారం సక్షమ్ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కంటి సమస్యలు గుర్తించిన 32మందికి కంటి ఆపరేషన్ చేయించారు. హైదరాబాద్ శంకర కంటి ఆస్పత్రిలో పరీక్షల అనంతరం ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులను ప్రత్యేక వాహనంలో మంగళవారం ఇంటికి చేర్చారు. నిర్వాహకులు జిల్లా కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, సురేష్ ఆస్పత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి



నారాయణపేట రూరల్: లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ పి.నర్సింహా రెడ్డి వర్ధంతిని స్థానిక శ్రీ సాయి స్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాలతో పాటు రాజకీయంగా, సామాజికంగా జిల్లాకు చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో పి.లలిత, కరస్పాండెంట్ సాయిలీల, ప్రిన్సిపాల్ బాలప్ప, ఉపాధ్యాయులు అమీనా, హెచ్.నర్సింహ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి దివ్యాంగ పోటీలకు ఎంపిక

కోస్గి: పట్టణంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి జోసెఫ్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ రాధిక తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 23న నారాయణపేటలో నిర్వహించిన దివ్యాంగుల పోటీల్లో రన్నింగ్, షాట్‌పుట్ పోటీల్లో జోసెఫ్ ప్రతిభ చూపి విజేతగా నిలిచాడు. ఈ నెల 27, 28 తేదీలో హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికై న పాల్గొననున్నాడు. ఇదే క్రమంలో రాములు అనే ఇదే పాఠశాల విద్యార్థి సైతం క్యారమ్స్‌లో ప్రతిభ చూపి విజేతగా నిలిచాడు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను జీహెచ్‌ఎం రామకృష్ణారెడ్డి, పీడీ రాధిక అభినందించారు.

సెల్‌ఫోన్ అప్పగించిన కార్మికులు

ఆత్మకూర్: మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం సెల్‌ఫోన్ దొరకడంతో పోలీసుల ద్వారా బాధితుడికి ఫోన్ అందజేశారు. ఎస్‌ఐ నరేందర్ మాట్లాడుతూ గుంటిపల్లికి చెందిన సహదేవుడు స్థానిక డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఓ హోటల్ వద్ద సహదేవుడు ఫోన్ పడిపోయినా.. గమనించకుండా వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం విధులకు హాజరైన కార్మికులు రేణుక, కమలమ్మ కు ఫోన్ దొరకడంతో మున్సిపల్ అధికారులకు ఈ విషయాన్ని చేరవేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫోన్ అప్పగించడంతో బాధితుడిని పిలిపించి ఫోన్ అప్పగించినట్లు వివరించారు.

వాల్‌పోస్టర్ విడుదల

అమరచింత: 'హలో మాల చలో హైదరాబాద్' మాలల సింహగర్జన సభను విజయవంతం చేసేందుకు మాలలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతూ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం సింహగర్జన సభ తరలిరావాలని పిలుపునిచ్చారు.



ఊట్కూరులో విగ్రహానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్ రవి



నారాయణపేటలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీఎస్పీ లింగయ్య

అంబేడ్కర్ చిరస్మరణీయుడు

సాక్షి, నెట్‌వర్క్: ఎంతో విలువైన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిరస్మరణీయుడని అధికారులు, నాయకులు, వక్తలు నాయకులు కొనియాడారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తి భవిష్యత్ తరాలు కొనసాగించాలని కోరారు. రాజ్యాంగంలో సమైక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

● నారాయణపేట: రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత దానికనుగుణంగా నడుచుకోవాలని డీఎస్పీ లింగయ్య అన్నారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో డాక్టర్. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు.. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగమని, మన హక్కులు, భారత రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవాలన్నారు.



కోస్గిలో రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

● పేట జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గోనిపాటి కల్యాణ్ మాదిగ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.. భారతదేశంలోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.



పేటలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



ముడుమాల్‌లో..



నారాయణపేటలో..



ధన్వాడలో..



మక్తల్‌లో..

పశువుల షెడ్ నిర్మాణానికి భూమిపూజ

దామరగిద్ద: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో మంజూరు చేసిన పశువుల షెడ్ నిర్మాణ పనులను ఏపీఓ జయమ్మ సమక్షంలో భూమి పూజ నిర్వహించారు. ఈ మేరకు.. ఏపీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వం మన ఊరు– పనుల జాతర కార్యక్రమంలో ఇందిరా మహిళ శక్తి ఉపాధి భరోసా కింద అవసరమైన రైతులకు పశువుల షెడ్స్, కోళ్లఫారాలు వంటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. పశువుల షెడ్ నిర్మాణానికి రూ. 75 వేలు నిధులు కేటాయించిందన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ భీమమ్మ, రైతులు బోయిని భీము, చాకలి గోపాల్, నర్సింహులు, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పశువుల షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఏపీఓ జయమ్మ తదితరులు

ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువు పెంపు

నారాయణపేట ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువు పెంపు మంగళవారంతో ముగియనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును డిసెంబర్ 3వ తేదీ వరకు ఏలాంటి అపరాధ రుసుం లేకుండా ఇంటర్ బోర్డు పొడిగించిందని డీఐఓ సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ఫీజు చెల్లించని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రూ. 100 అదనపు ఫీజుతో డిసెంబర్10, రూ. 500తో డిసెంబరు11 నుంచి 17, రూ.1000తో వరకు అవకాశం ఉందని తెలిపారు.

ప్రజాపాలనపై కళాజాతా



నర్వలో ప్రజాపాలనపై కళాజాత బృందం సభ్యుల ప్రదర్శన

నర్వ: ప్రజాపాలన.. ప్రజా విజయోత్సవాలపై మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో కళాజాత బృందం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మహాలక్ష్మి ఉచిత బస్సు, గృహజ్యోతి, మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటు, రుణమాఫీ వంటి పథకాలపై కళాజాత ప్రదర్శనలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర నర్సింహ, బాలయ్య, లక్ష్మీ, అరుణ, సుగుణ, రాధా పాల్గొన్నారు.

2కే రన్, రంగవల్లికల పోటీలు

కోస్గి రూరల్: చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 2కే రన్, రంగవల్లికల పోటీలు చేపట్టామని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి శివాజీ చౌరస్తా వరకు కళాశాల విద్యార్థులు, అధికారులు 2కే రన్ చేపట్టారు. ఈ సందర్భంగా డీపీఓ కృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అన్నారు. అనంతరం మండల కార్యాలయం వద్ద రంగవల్లికల కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ శ్రీధర్, ఎంఈఓ శంకర్ నాయక్, ఆర్‌ఐ సుభాష్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మక్తల్: కార్తీకమాసం సందర్భంగా పట్టణంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ పూజారి శాలువాతో సన్మానం చేసి ఆశీర్వాదించారు.



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సురేష్

అమరచింత: ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎస్‌ఐ సురేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రధాన రహదారికి ఇరువైపులా ఆటోలను ఆపడం ద్వారా దుకాణదారులకు వ్యాపారాలు జరగడం లేదని, అంతేకాకుండా ఇతర వాహనదారులకు సైతం ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అమరచింత నుంచి ఆత్మకూర్ వరకు ఆటోలు నడుపుకుంటున్న వారు తమ ఆటోలను మహాత్మాగాంధీ విగ్రహం వెనకాల ఉన్న బీసీ కాలనీ రహదారిపై వరుస క్రమంలో ఆపుకుని ఒక్కొక్క ఆటోను మాత్రమే ప్రధాన రహదారిపై ఉంచాలన్నారు. అమరచింత నుంచి మరికల్ వరకు, నాగల్‌కడ్మూర్, నర్వ ప్రాంతాలకు వెళ్తున్న ఆటోలు సైతం ఇదే నియమాలను పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

నారాయణపేట టౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని వామపక్ష నాయకులు సలీం, వెంకటనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అంబేడ్కర్ చౌరస్తా నుంచి ప్రధాన రహదారి వెంబడి వామపక్షాల బైక్ ర్యాలీ కొనసాగింది. తిరిగి అంబేడ్కర్ చౌరస్తాలో బహిరంగ సమావేశం నిర్వహించి మాట్లాడారు.. బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. సామాన్యులకు భారాలు, సంపన్నులు–కార్పొరేట్లకు మూటలు కట్టబెట్టే విధంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. స్కీం వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించకుండా, ఉద్యోగ భద్రత కల్పించడం లేదన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదలాయన్నారు. రైతు సంఘం నాయకులు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నాయకులు, వ్యవసాయ కార్మిక నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ



మానవహారం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొత్తపల్లి: మండల కేంద్రంలోని భూనీడులో ఓటరు అవగాహనపై అధికారులు, విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడంతో పాటు ఓటరు అక్షరాస్యతను ప్రోత్సహించడంపై కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్వీప్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించారు. మండలంలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, హెచ్‌ఎం కేశవరెడ్డి, ఆర్‌ఐ మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి రఫీ, మహేందర్ రెడ్డి, సవారి శ్రీను పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

కోస్గి రూరల్: గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సౌకర్యాలను కల్పించి వాటిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం గుండుమాల్ మండల పరిధిలోని అప్పాయిపల్లిలో ఈజీఎస్ నిధుల నుంచి రూ.20 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ, సర్జఖాన్‌పేట్‌లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుంచి రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, ప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మధుకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి మురళి, అరుణ, నాయకులు అన్న కిష్టప్ప, లక్ష్మీనారాయణ, రాంచందర్, రుక్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న నాయకులు

కాంగ్రెస్‌లో చేరిక..

మరికల్: ఎమ్మెల్యే పర్ణికారెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మండల బీఆర్‌ఎస్ నాయకుడు నర్సింహులుతో పాటు 20మంది కార్యకర్తలకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో సూర్యమోహన్, హరీష్, గోపాల్, కృష్ణయ్య, శ్రీను, రాములు, ఆంజనేయులు, రాజు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

నాణ్యమైన భోజనం అందించాలి

దామరగిద్ద: విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా పర్యవేక్షించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కూరగాయలు పండ్లు, గుడ్లు, వంటివి మెనూ ప్రకారం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. వంటగది, తాగునీటి కులాయిల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయనతో పాటు సీఆర్‌పీ మహిపాల్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శేర్ కృష్ణారెడ్డి, నారాయణ, వీరప్ప ఉపాధ్యాయులు ఉన్నారు.



ఊట్కూరులో సీపీఎస్ పాఠశాలను తనిఖీచేస్తున్న ఎంఈఓ రాఘవేంద్రచారి

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

ఊట్కూరు: మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల, సీపీఎస్ పాఠశాలలను మంగళవారం ఎంఈఓ రాఘవేంద్రచారి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో వడ్డించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురునాథ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తహసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఆర్‌ఐ అమర్‌నాథ్‌రెడ్డి విద్యార్థులతో కలిసి మధ్యా హ్న భోజనం చేశారు. ఈ మేరకు.. ఆయన వంట ఏజెన్సీలతో మాట్లాడుతూ నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అదేవిధంగా వంట సామగ్రితోపాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

మెనూ ప్రకారం వడ్డించాలి

మరికల్: మండలంలోని రాకొండ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనం మంగళవారం తహసీల్దార్ జమీల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిత్యం విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించి, నాణ్యతగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దూరు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట ఏజెన్సీ మహిళలకు, పాఠశాల ఉపాధ్యాయులకు ఎంపీడీఓ నర్సింహారెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని మోమినాపూర్ పాఠశాలను ఎంపీఓ రామన్నతో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు.



కాన్‌కుర్తిలో విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న ఎంఈఓ



కృష్ణాలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ దయాకర్‌రెడ్డి



మోమినాపూర్‌లో వంటను పరిశీలి స్తున్న ఎంపీడీఓ నర్సింహారెడ్డి